01ATP25F_01ATP25F.qxd 25-07-2023 PM 11:12 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 26 జూలై 2023 పేజీలు : 04

సమన్వయంతో సమిష్టిగా మెరుగైన సేవలు అందిద్దాం

- సంయుక్తంగా పిలుపునిచ్చిన డిఐజి, కలెక్టర్, ఎస్‌పి



సమావేశంలో మాట్లాడుతున్నజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, హాజరైన పోలీస్,ఇతర శాఖల అధికారులు

పుట్టపర్తి, జులై 25, ప్రభాతవార్త

రెవెన్యూ, పోలీస్, ఇతర ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో సమిష్టిగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దామని అనంతపురం రేంట్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు సంయుక్తంగా పిలుపునిచ్చారు. మంగళవారం పుట్టపర్తిలోని సాయి అరామంలోని ఫంక్షన్ హాలులో ఆర్ధవార్షిక నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి మాట్లాడుతూ, విధి నిర్వహణలో భాగంగా ఇతర శాఖలతో సమన్వయం చేసుకొని నేరస్తులు ఎంతటి వారైనా సరే చట్టం ద్వారా వారికి శిక్షపడేలా దర్యాప్తు చేయాలన్నారు. కేసులు కోర్టులో వీగిపోకుండా పటిష్టచర్యలు తీసుకోవాలని, అందు కోసం ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేయడం మొదలుకొని ఎక్కడా కూడా అలసత్వం వహించకుండా కేసులు పూర్తి చేయాలని, పలు కేసుల్లో పై కోర్టులు ఇచ్చే తీర్పులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటికి అనుగుణంగా తరువాత కేసులలో ముందుకు సాగాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరునంలో సిబ్బంది అంతా అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ, జిల్లాలో రెవెన్యూ, పోలీస్ శాఖలు మంచి సమన్వయంతో ముందుకెళుతున్నాయని, రానున్న రోజులు మరింత సవాళ్ళతో కూడుకున్నందున ఇదే సమ్వయంతో, కార్యాచరణతో మరింతసమర్థవంతంగా ముందుకెళ్ళాలన్నారు. జిల్లా సరిహద్దు గ్రామాల్లో పోలీస్ అధికారులు పల్లె నిద్రచేసేటప్పుడుస్థానిక సమస్యలపైనే కాకుండా విలేజ్ కమిటీల సహకారంతో బాల్యవివాహాలు, మహిళా చట్టాలపై చైతన్యం తీసుకురావాలన్నారు.ఫోక్సో కేసుల్లో బాధితులకు పునరావాసంతో పాటు విద్యాభ్యాసం కొనసాగించేలా చర్యలు చేట్టాలన్నారు. జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీస్ సిబ్బంది, హైవే అథారిటి వారిని సమన్వయంచేసుకొని వాహన చోదకులను అప్రమత్తం చేస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారుల సమీప గ్రామాలలో తగుజాగ్రత్తలు తీసుకోవాలని, బ్లాక్ స్పాట్ వద్ద ముందస్తు జాగ్రత్తలు, ప్రజలకు రోడ్డు ప్రమాదాలు తదితర వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. క్రింది స్థాయి సిబ్బంది, పోలీస్ అధికారులు అందరూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ప్రజల్లో పోలీసుల పట్ల విశ్వాసం పెంపొందేలా మెలగాలన్నారు. సామాన్యుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతగా కృషి చేయాలని, ఎవరైనా బాధలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు, పిటిషన్లు అందించినప్పుడు నిర్లక్ష్యంగా ఉండకుండా పోలీస్ వ్యవస్థపట్ల నమ్మకం కలిగేలా ప్రజలతో వ్యవహరించాలన్నారు. రౌడీషీటర్లు పాతనేరస్తులపై నిఘా కొనసాగించాలని, అనుమానాస్పద మృతి కేసుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, మట్కా, ఎర్రచందనం, ఎన్‌డిపిఎస్ కేసులను ప్రాధాన్యతగా పరిణగించి చర్యలు తీసుకోవాలన్నారు. వేరే రాష్ట్రాలనుండి ఇక్కడకు వచ్చి ఉంటున్న వారి భద్రతకు భరోసా కల్పించాలన్నారు. అనంతరం విధుల్లో ప్రతిభ కనబరచిన పోలీస్ సిబ్బందికి డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి చేతుల మీదుగా మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, జిల్లా పరిధిలోని డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు, సెబ్ అధికారులు ఎస్.రవికుమార్, ఆర్‌టిఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను
వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం

❖ కళ్యాణదుర్గం మండలంలో ఏర్పాటు చేస్తున్న ఆహారశుద్ధి ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపన
❖ ఒక్కో ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్ రూ.5.50 కోట్లతో ఏర్పాటు ❖ జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, జూలై 25 ప్రభాతవార్త

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం 1,719 కోట్లతో తలపెట్టిన 11 ఆహార శుద్ధి ప్రాజెక్టులకు వర్చువల్‌లో శంకుస్థాపన ప్రారంభోత్సవాలు కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, ఎఎఫ్ ఏకాలజి సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యానశాఖ అధికారి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, ఫిషరీస్ డిడి శాంతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజు, ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్‌చార్జ్ పీటర్ సైమన్, వ్యవసాయ సలహా మండలి సభ్యులు, ఎపిఓ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడారు. జిల్లాలో కళ్యాణదుర్గం మండలంలోని వెంకటాంపల్లి, మారుమూల మండలమైన కుందర్పి మండలంలోని బండమీదపల్లి గ్రామాల పరిధిలో ఆహారశుద్ధి ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపనను సిఎం చేయడం జరిగిందని తెలిపారు. టమోటా సాగు చేసే రైతులు, ఇతర కూరగాయలు, పండ్ల తోటలు సాగు చేసే రైతులు దాదాపు 60 వేల మంది దీనిద్వారా లబ్ధి పొందనున్నారని తెలిపారు. ఆర్డీటి ఎలాలజీ సెంటర్ ఆధ్వర్యంలో 2 ఎపి ఒలు ఏర్పాటు చేసుకుని ప్రాసెసింగ్ సెంటర్ల నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఎకాలజీ సెంటర్ వారు ఎంతో ప్రోత్సహిస్తున్నారన్నారు. జిల్లాలో ప్రతి ఏడాది 13 లక్షల 25 మెట్రిక్ టన్నుల టమోటా ఉత్పత్తి అవ్వడం జరుగుతోందని తెలిపారు. సరిహద్దు ప్రాంతాలకు గతంలో ఇంత ప్రోత్సాహం ఎప్పుడూ లేదని, ఏపి ఫుడ్స్ ప్రాసెసింగ్ సొసైటీ జిల్లాలో ఏర్పాటు చేసే ఒక్కో ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్ కోసం 5.50 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులు అంత సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లాలో ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్‌ల ఏర్పాటు చేయడం వల్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఆర్డీటి ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి మాట్లాడారు. మల్లారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 2 ప్రైమరీ ప్రాసెసింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఎక్కువ ప్రాసెసింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఫిబ్రవరి 4వతేదీన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని పిలిపించి రాయలసీమ ఎఫ్ఇఒ సమ్మేళనం ఇక్కడ నిర్వహించడం జరిగిందని, ఆ సమ్మేళనంలో ఆర్‌బికెలు, ఎఫ్ఇఒలు ఏ విధంగా అనుసంధానం చేయాలనే విషయంపై చర్చ చేసి కొన్ని సిఫార్సులు ఇవ్వడం జరిగిందని, దానిని మీరు పరిగణంలోకి తీసుకోవాలని, రాష్ట్రంలో ఆర్‌బికెలల సామర్థ్యాన్ని ఇంకా పెంచవచ్చని, ఎఫ్ఇఒల సామర్థ్యాన్ని కూడా పెంచి రైతులకు ఇంకా ఎక్కవ సేవ చేసేందుకు అవకాశం వుంటుందని కోరారు. ఆర్‌బికెల నుండి ఎఫ్ఒలకు సహకారం అందిస్తే బాగుంటుందని ఆర్‌బికెలకు ఎఫ్ఇఒలను అనుసంధానం చేయాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో కుందుర్పి మండల కేంద్రానికి చెందిన ఎఫ్ఒ అధ్యక్షురాలు కుందిర్పమ్మ మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ మేము రైతు ఉత్పిత్తిదారుల సంఘం ఏర్పాటు చేసుకున్నామని సంఘంలో 3 వేల మంది వాటాదారులు వున్నామని తెలిపారు. ఒక్కొక్క వాటా దారుడు వెయ్యి రూపాయలకు పైగా చొప్పున మొత్తం 7.24 లక్షలను వాటాలుగా వేసుకున్నామని, నాబార్డ్ ద్వారా మా సంఘానికి 5 లక్షల గ్రాంట్ ఇచ్చిందని, దాని ద్వారా వ్యాపారాలు చేసి 22 లక్షల రూపాయలు ఆదాయం వచ్చిందని తెలిపారు. రైతులు ఇబ్బంది పడకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా అవసరమైన అన్ని పొందుతూ ఎంతో అభివృద్ధి చెందుతున్నామని పేదలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. రైతులకు, ప్రజలకు మీ వల్ల బంగారు భవిష్యత్తు వచ్చిందన్నారు. మీ వెనుక తామంతా అండగా వుంటామని, మరిన్ని అభివృద్ధి కార్య క్రమాలు అమలు చేయాలన్నారు. ఎంతో మంది రైతులు టమోటా పండిస్తున్నారని ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు మంజూరు చేయడం వల్ల సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ గ్రీన్స్ పథకం కింద కళ్యాణదుర్గం మండలంలోని వెంకటాంపల్లి, కుందర్పి మండలంలోని బండమీదపల్లి గ్రామాల పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్లకు సంబంధించి భూమి పూజ శిలాఫకాలను జిల్లా కలెక్టర్, తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ దుర్గం ఎంపిపి మారతమ్మ, జెడ్‌పిటిసి బొమ్మన్న, సర్పంచు చంద్రనాయక్, కుందుర్పి జెడ్‌పిటిసి రాధాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్ల టీడీపీ పాలనలో
విభజన హామీల సాధనలో విఫలం

- ఎన్నికలు వస్తున్నాయనే మంచి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు
- పురందేశ్వరికి రాష్ట్రంలోని అభివృద్ధి కనపడటం లేదా.. - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, జులై 25 ప్రభాతవార్త

గతంలో ఐదేళ్లపాటు టీడీపీ-బిజెపి-జనసేన నేతలు కలిసి అధికారం పంచుకున్న విభజన హామీల అమలులో పూర్తిగా విఫలం చెందారని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. నగరంలోని ఉమానగర్, నాయక్‌నగర్, 2వ రోడ్డు, నారాయణపురం పంచాయితీల పరిధిలో జగనన్న సురక్ష క్యాంపులను నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా లబ్దిదారులకు 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేశారు. ఆయా కార్యక్రమాలతోపాటు మీడియాతో మాట్లాడిన ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా మన్ననలను పొందుతున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో రాష్ట్రంలోని అభివృద్ధి సంక్షేమం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రతిపక్ష పార్టీలు ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయన్నారు. 2014 నుంచి 19 వరకు తెలుగుదేశం-బిజెపీలు కలిసి రాష్ట్రంలో, కేంద్రంలో అధికారాన్ని పంచుకున్నాయన్నారు. ఇందులో జనసేన కూడా భాగస్వామ్యం ఉందన్నారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో రాష్ట్ర విభజన హామీలను సాధించడంలో ఆయా పార్టీలు పూర్తిగా విఫలం చెందాయన్నారు. రాష్ట్రానికి వారి భాగస్వామ్యంలో జరిగిన మేలు శూన్యమన్నారు. అంతేకాకుండా విభజన హామీలతోపాటు ప్రత్యేక హోదాను ఇవ్వడంలో కేంద్రంలోని మోడీ నాయకత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అదే విధంగా విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరించ వద్దని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు వైసీపీ ఎంపిలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినా ఆ విన్నపాన్ని బుట్టదాఖలు చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పాలన పట్ల పలు సందర్భాలలో ప్రధాన మంత్రితోపాటు కేంద్ర మంత్రులు ప్రశంసించారన్నారు. అయితే రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలుగా ఇటీవల బాధ్యతలుచేపట్టిన పురందేశ్వరి మాత్రం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షమ్రం జరగడం లేదని విమర్శిలు చేయడం హాస్యా స్పదమన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేపడుతున్న అభివృద్ధి పురందేశ్వరికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోనే రూ.3 లక్షల కోట్లు నగదును జమా చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతోందన్నారు. అనంతపురం నగరంలో కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.700 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న తీరును మీరంతా చూస్తున్నారన్నారు. మీకు మేలు చేస్తున్న ప్రభుత్వానికి అండగాఉండాల్సిన బాధ్యత మీపైనే ఉందని ప్రజలకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మేయర్ రాగే పరుశురామ్, జెసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చింతకుంట మధు, కార్పోరేటర్లు సాకే చంద్రశేఖర్, బాబాఫకృద్దీన్, చవ్వా రాజశేఖర్‌రెడ్డి, నాగమణి, అబుసాలెహ్, ఇషాక్, రాజేశ్వరి, శాంతిసుద, చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డిలతోపాటు పలువురు నేతలు, అధికారులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే(ఫైల్‌ఫోటో)

పెనుకొండ జూలై25 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు..నేడు విద్యార్థుల భవిష్యత్తుకు గ్రహణంగా మారింది. ఏళ్లు గడుస్తున్న గదులు నిర్మాణపనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. చేసింది కొంతైతే నిధులు మాత్రం కొండంత డ్రా చేయడం వెనుక మతలబు ఎంటో?.. విద్యాకమిటీ తిర్మాణాలు లేకనే ఇష్టారాజ్యంగా నిధులు ఉపసంహరణ చేయడం, ప్రధానోపాధ్యాయురాలు, కమిటీ చైర్మన్‌ల మధ్య సమన్వయం లోపం విధ్యార్థులకు శాపమైంది.

పెనుకొండ సెంట్రల్ హైస్కూల్‌కు నాడు..నేడు పనులకు రూ.1.26కోట్లు నిధులు మంజూరైయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ ఏడాదిన్నర క్రితం శంకుస్థాపన చేశారు. పనులు శరవేగంగా చేసి ఆరునెలల్లో పనులు పూర్తి చేయాల్సి ఉంది.

నాడు..నేడు...
పూర్తయ్యేది ఏనాడు..?

- చేసింది కొంత..నిధులు డ్రా కొండంత - నత్తనడకన అభివృద్ధి పనులు
- రూ.1.30కోట్లు నిధులు మంజూరు - తీర్మాణాలు లేకనే నిధులు ఖర్చు
- కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయురాలు మధ్య సమన్వయ లోపం - ఇబ్బందుల్లో విద్యార్థులు

నత్తనడకన అభివృద్ధి పనులు..

విద్యాకమిటీ చైర్మన్ గంగాధరనాయక్ పనులు చేసేందుకు సిద్దమయ్యారు. ప్రధానోపాధ్యాయురాలు కవిత అందుకు సుముకత వ్యక్తం చేయకపోవడంతో పనులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. పూర్తిస్థాయిలో పనులు ప్రారంభించింది లేదు. పాఠశాల ఆవరణలో ఇసుక, కంకర గుట్టలు, గుంతలు పనులు ఎక్కడిక్కడే నిలిచిపోయాయి. మెంటిగోడులు, స్లాబులేని గదుల

పిల్లర్స్‌కే పరిమితమైన అదనపు గది

వెక్కిరిస్తున్నాయి. పిల్లర్లకు ఉపయోగించిన ఇనుము తుప్పు పట్టి ఎక్కడిక్కడ వంగిపోతున్నాయి. పనులకు వాడే ఇసుక, కంకరల్లో చెత్తచెదారం నిండిపోయింది. సిమెంట్, ఇనుముతో తరగతి గదులున్నాయి. సకాలంలో పనులు చేయకపోవడంతో గదులు పూర్తి కాలేదు. వెరసి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కమిటీ తిర్మాణంలేకనే నిధులు డ్రా...

చేసిన పనులకు నిధులు డ్రా చేయాలంటే కమిటీ సమావేశం ఏర్పాటు చేసి తీర్మాణం చేయాల్సి ఉంది. అందుకు విరుద్ధంగా ప్రధానోపాధ్యాయురాలు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూ ఇష్టారాజ్యంగా నిధులు డ్రా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కమిటీ తీర్మాణం మేరకు చెక్కుల్లో ప్రధానోపాధ్యాయురాలుతోపాటు చైర్మన్, సభ్యుల సంతకాలు చేయాల్సిఉంది. నేరుగా కమిటీ సభ్యుల ఇండ్ల వద్దకు వెళ్లి సంతకాలు తీసుకుని నగదు డ్రా చేస్తోందని చైర్మన్ విమర్శిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో చైర్మన్ ఎక్కడ ఉంటే అక్కడి వెళ్లి చెక్కుపై సంతకాలు తీసుకుంటున్నారు.

చేసింది కొంత..నిధులు డ్రా చేసింది కొండంత..

రెండో దశ నాడు..నేడు కింద రూ.1.26 కోట్లు నిధులు మంజూరైయ్యాయి. రూ.38 లక్షలు మొదట విడత నిదులు విడుదలైయ్యాయి. ఇప్పటి వరకూ దాదాపు రూ.25 లక్షల వ్యయం చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఇంత మొత్తంలో నిధులు వ్యయం చేసినప్పటికీ పనులు మాత్రం నామామాత్రంగా జరిగినట్లు స్పష్టమౌతోంది.

సమన్వయలోపం....

ప్రధానోపాధ్యాయురాలు, కమిటీ చైర్మన్‌ల మధ్య సమన్వయ లోపంతో పనులు ఆలస్యంగా జరుగుతన్నాయి. పనుల విషయంలో ఇద్దరి మధ్య కోల్డ్‌వార్ జరుగుతోంది. చైర్మన్ చేసే పనులకు అడ్డుపడుతోందని, తనకు ఇష్టం వచ్చిన వారితో పనులు చేసి నిధులు దుర్వినియోగం చేస్తోందని చైర్మన్ గంగాధర్‌నాయక్ ఆరోపిస్తున్నారు. సమావేశం ఏర్పాటు చేయకుండా తన విచ్చల విడిగా నిధులు డ్రా చేస్తోందని, చెక్కుల్లో సంతకాలు చేయకపోతే ఒక ప్రజా ప్రతినిధితో

పాఠశాల గదిలో ఇనుము

ఫోన్లు చేయించి సంతకాలు తీసుకుంటున్నారు అని చైర్మన్ ధ్వజమెత్తారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన నాడు..నేడు ఉపాధ్యాయురాలు, చైర్మన్‌ల మధ్య సమన్వయ లోపంతో నీరుగారిపోతోంది. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి పనులు వేగవంతం చేయాల్సిన అవశ్యకత ఎంతైన ఉంది.

దీపికావేణుకు పూర్తిగా సహకరిస్తా

- రాబోయే ఎన్నికల్లో హిందూపురంలో వైసీపీ జెండా ఎగురవేస్తాం - మీడియాతో మధుమతిరెడ్డి

రామకృష్ణారెడ్డి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

హిందూపురం, జూలై 25 ప్రభాతవార్త

వైసిపి హిందూపురం ఇన్‌చార్జ్ దీపికావేణు మంగళవారం సాయంత్రం మండలంలోని చౌలూరు గ్రామానికి వెళ్లి దివంగత నాయకులు రామకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రామకృష్ణారెడ్డి సోదరి, వైసిపి నాయకురాలు అయిన మధుమతిరెడ్డి దీపికతో కలిసి తమ నివాసంలో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. తొలుత మధుమతిరెడ్డి మాట్లాడుతూ విలువలు, నిజాయితీ కలిగిన కుటుంబ చరిత్ర నుండి తాము వచ్చామన్నారు. తన తమ్ముడు రాము వైసిపి, జగనన్నపై అభిమానంతో విదేశాల్లో తన కెరీర్‌ను త్యాగం చేసి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. ఎన్నో ఆటుపోట్లకు గురైనా పార్టీ నిర్ణయాన్ని గౌరవించి విలువలకు కట్టుబడి రాజకీయం చేశారన్నారు. పది నెలల క్రితం తమ్ముడిని దుర్ఘటనలో కోల్పోయి అనంతర పరిణామాల్లో తాను రాజకీయాల్లోకి వచ్చి అదేబాటలో నిజాయితీతో కూడిన రాజకీయాలను అనుసరిస్తున్నామన్నారు. పార్టీ సమన్వయకర్త పదవిని తాను ఆశించినప్పటికి హిందూపురం బిసి కురబ వర్గానికి చెందిన దీపికను ఎంపిక చేసిందన్నారు. జగనన్న, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిర్ణయాన్ని గౌరవిస్తూ తన పూర్తి సహకారం దీపికావేణుకు వుంటుందని స్పష్టం చేశారు. వెన్నుపోటు రాజకీయాలు వుండవన్నారు. అధిష్టానం మీకు ఎలాంటి హామి ఇచ్చిందని మీడియా ప్రశ్నించగా తనకు ఇచ్చిన హామీని నెరవేరుస్తారన్న నమ్మకం తనకు వుందన్నారు. 2024 ఎన్నికల్లో వైనాట్ హిందూపురం అన్నట్లుగా ఇక్కడ టిడిపిని ఓడించి వైసిపి జెండాను ఎగురవేస్తామన్నారు. అనంతరం దీపికావేణు మాట్లాడుతూ మధుమతి అక్క మద్దతు ఇవ్వడం వైసిపి కుటుంబానికి సంతోషం కలిగించిందని జగనన్నను సిఎం చేసేందుకు ఇలాగే అందరూ కలిసి పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెను కొండ మాజీ సమన్వయకర్త బాబురెడ్డి, వేణురెడ్డి, నాగభూషణంరెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గని, కౌన్సిలర్లు శివకుమార్, ఆసిఫుల్లా, నాయకులు శ్రీరామిరెడ్డి, నాగమణి, ఆర్‌కె ఖలీల్, రాము, లేపాక్షి జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, నారాయణస్వామి, లోకేష్‌రెడ్డి, సర్పంచు నంజప్ప, నాగరాజు, గంగాధర్, రామాంజినప్ప, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న నాయకురాళ్లు

మెయిన్‌లో

గ్యాస్ సిలెండర్ పేలి నలుగురు మహిళలకు తీవ్ర గాయాలు
ప్రతిపక్షాలను తిట్టేందుకు వందల కోట్లు ఖర్చుచేయాలా !?

02ATP27_02ATP27.qxd 25-07-2023 PM 10:34 Page 1

ఓటర్ల పరిశీలన, హౌస్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చెయ్యండి
- ఉమా మహేశ్వరనాయుడు

మాట్లాడుతున్న ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, జులై 25 ప్రభాతవార్త : ఓటర్ల పరిశీలనలో బిఎల్ఓలలోకలిసి బిఎల్ఏలు అప్రమత్తంగాఉండాలని కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు సూచించారు. మంగళవారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం టీడీపీ క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ కన్వీనర్‌లు, ప్రధాన కార్యదర్శిలు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ల పరిశీలనలో ఏమైనా తప్పులు జరుగుతున్నాయా లేదా అన్న విషయాలను పూర్తిగా పరిశీలించాలన్నారు. ముఖ్యంగా వాలెంటీర్లు ఓటర్లు పరిశీలనలో పాల్గొంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కేవలం నెల రోజుల వ్యవధి మాత్రమే ఓటర్ల పరిశీలనకు గడువుందని ఆ లోగా ప్రతి ఒక్కరూ అప్రమత్తం కావాలన్నారు. అలాగే హౌస్ మ్యాపింగ్‌కూడా పూర్తి చెయ్యాలని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి హౌస్ మ్యాపింగ్ 100 శాతం పూర్తి చెయ్యాలని సూచించారు. పోలింగ్ బూతుల వారీగా గ్రామాల్లోఓటర్లను పరిశీలన క్షుణ్ణంగా చేయాలన్నారు.

మణిపూర్ రాష్ట్రంలో తక్షణమే అల్లర్లను అదుపులోకి తేవాలి

మాట్లాడుతున్న చల్లా కిషోర్ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, జులై 25 ప్రభాతవార్త : మణిపూర్ రాష్ట్రంలో తక్షణమే అల్లర్లు, అదుపులోకి తేవాలని రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి ఐక్య రాజ్య సమితి జోక్యం చేసుకుని శాంతిని నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. గత రెండు నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లు మరణ హోమంను ఆపడానికి ఐక్య రాజ్య సమితి ముందుకు రావాలని రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి కోరారు. ఇటీవల ఇద్దరు గిరిజన మహిళ్ని వివస్త్రలుగా చేసి ఊరేగించి, సామూహిక అత్యాచారం చేసిన ఘటన కలిచివేసిందన్నారు. కానీ న్యాయ స్థానం మాత్రం అద్భుతంగా ఈ కథనంపై స్పందించి సుమోటోగా తీసుకుని కేసులు పెట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. దీనిపై న్యాయ స్థానం పని తీరుపై కృతజ్ఞతలు తెలుపుతూ పేదల పక్షాన అత్యున్నత న్యాయ స్థానం నిలబడడం గప్పొ విషయం అని, ఇప్పటికైనా మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేలా ప్రయత్నం చేయాలని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని ఇలాంటి ఘటనలకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయనతోపాటు జిల్లా వినియోగదారుల సంఘం సమాఖ్య గౌరవ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, చర్జ్ సెక్రెటరీ రోజ్లీ తదితరులు ఉన్నారు.

చైతన్య రథయాత్రలో మహిళా తెదేపా నేత విస్తృత ప్రచారం

కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కార్యకర్తలు

బ్రహ్మసముద్రం జులై 25 ప్రభాతవార్త, : మండలకేంద్రంలో తెదేపా కళ్యాణదుర్గం తెదేపా ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు అదేశాలమేరకు మండల కన్వినర్ శ్రీరాములు అధ్యక్షతన మండలకేంద్రంలో తెదేపా మహిళా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం చేశారు టీడీపీ మహాశక్తి చైతన్య రథయాత్రలో భాగంగా రేపటి తరాలకోసం మహాశక్తి కింద ప్రజలకు 5 హామీలను చంద్రబాబునాయుడు ప్రకటించడంతోపాటు మహాశక్తి మహిళలకు పెద్దపీటవేశారని ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు అందించి వైసీపి ప్రభుత్వం అసమర్థ పాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజలకు జగనన్న సురక్షద్వారా II రకాల సేవలు-కన్వీనర్ బసవరాజు

సర్టిఫికేట్‌లను అందిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జులై 25 ప్రభాతవార్త, : ప్రజలకు జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలు ఉచితంగా అందిస్తున్నారని కన్వినర్ బసవరాజు అన్నారు. మండలంలోని ఎరడికెర గ్రామంలో సర్పంచ్ అంజినమ్మ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంకు హాజరైన కన్వినర్ వివిధ సేవలకోసం ప్రజలకు ధరకాస్తు చేసుకొన్న సేవలను ప్రజలకు ఉచితంగా అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన కార్య క్రమం జగనన్న సురక్ష కార్యక్రమం అని కన్వినర్ అన్నారు. అనంతరం తహశీల్దార్ బాలకిషన్, ఎంపిడీఓ దాసా నాయక్, ఏఓ నందకిషోర్ తదితరులు అబ్దిదారులకు సర్టిఫికేట్‌లను అందించారు

విద్యాసంస్థలు బంద్ విజయవంతం

విద్యాసంస్థలను బంద్ చేయించిన దృశ్యం

లేపాక్షి, జులై 25 ప్రభాతవార్త : విద్యారంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్త బంద్‌లో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన లేపాక్షిలో సంపూర్ణంగా బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వున్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు నాణ్యమైన భోజనం లేక, సరైన మౌళిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. పెరిగిన నిత్యావసరాలు ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటికట్ చార్జీలను పెంచాలని, అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహించినా ప్రభుత్వానికి చలనంలేదని వాపోయారు. అధికారంలోకి రాకముందు జగన్‌మోహన్‌రెడ్డి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యార్థులను మోసం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న పేద ఇంటర్మీడియట్ విద్యార్థులకు గతంలో ప్రభుత్వం ఉచితంగా మెటీరియల్ ఇచ్చేవారని, కానీ ఈ విద్యాసంవత్సరం నుండి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. డిగ్రీ విద్యా విధానంలో ప్రవేశపెడుతున్న మేజర్, మైనర్ సబ్జెక్టు విధానాన్ని విరమించుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు చదువు చెప్పేవారు కరువయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గసభ్యులు పవన్, ఉదయ్, లోకేష్, వసంత్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో కరువైన శాంతిభద్రతలు
-టిడిపి నాయకుల విమర్శ

విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

హిందూపురం, జులై 25 ప్రభాతవార్త : వైసిపి పాలనలో హిందూపురంతో పాటు రాష్ట్రమంతా శాంతిభద్రతలు కరువయ్యాయని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ఆరోపించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ పార్టీ పార్లమెంటరీ కమిటీ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షులు డి.రమేష్, కౌన్సిలర్లు రఘు, సతీష్‌కుమార్, నాయకులు కొల్లకుంట అంజనప్ప, న్యాయవాది శివశంకర్, రామాంజినమ్మ, తదితరులు మాట్లాడారు. కొంతకాలంగా హిందూపురంలో భూ ఆక్రమణలు, ఆన్‌లైన్ మట్కా, గంజాయి విక్రయాలు, తదితర అసాంఘిక కార్యక్రమాలు పెచ్చురెల్లిపోయాయని విమర్శించారు. సామాన్యులవే కాకుండా దేవాలయాల భూములు కూడా కబ్జాలు చేస్తున్నారన్నారు. దేవాదాయశాఖ అధికారి ఈ అన్యాయాన్ని ఎదుర్కొనేందుకు ధైర్యంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. జరుగుతున్న సంఘటనలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని వారు ప్రశ్నించారు. బాధితులకు అండగా వుండి పోరాడతామని హామి ఇచ్చారు. మరో పది రోజుల్లో బాలయ్య హిందూపురంకు వస్తాడని చెప్పారు. పట్టణంలోని రోడ్లు ఎక్కడ చూసినా అధ్వాన్నస్థితికి చేరుకున్నాయన్నారు. రాష్ట్రమంతా అరాచకపాలన సాగుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హెచ్ఎన్ రాము, అమర్నాథ్, దుర్గా నాని, నబిరసూల్, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలపై చర్యలు తీసుకోండి

మాట్లాడుతున్న బాబావలి

హిందూపురం టౌన్, జులై 25 ప్రభాతవార్త : డిగ్రీ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్న కళాశాలలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నుండి డిగ్రీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యం వేధిస్తున్నారని ఆరోపించారు. కళాశాల ఫీజుతో సంబంధం లేకుండా పరీక్ష ఫీజు కట్టిన ప్రతి విద్యార్థికి హాల్‌టికెట్ ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విద్యాదీవెన విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఫీజులు చెల్లించలేని స్థితిలో వున్నారన్నారు. పెండింగ్‌లో వున్న విద్యాదీవెన వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయచంద్ర, హర్షకుమార్, బాలాజీ, రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ నివాసంలో విందు

గోపూజ నిర్వహిస్తున్న దీపికావేణు

హిందూపురం టౌన్, జులై 25 ప్రభాతవార్త : హిందూపురం మున్సిపల్ 24వ వార్డు కౌన్సిలర్ నాగేంద్ర బాబు నివాసంలో మంగళవారం విందు ఏర్పాటు చేశారు. నాగేంద్ర నివాసంలో ఏర్పాటు చేసిన గోపూజ, తేనేటివిందులో హిందూపురం వైకాపా సమన్వయకర్త దీపికా, వేణురెడ్డిలు హాజరై గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నాగేంద్ర, దీపికావేణులకు భగవద్గీతను అందచేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతరెడ్డి, శ్రీరామరెడ్డి, కౌన్సిలర్లు శివ, ఆసిఫ్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

స్వాధీనం చేసుకున్న మద్యం చూపుతున్న పోలీసులు

హిందూపురం టౌన్, జులై 25 ప్రభాతవార్త : హిందూపురం ఒకటవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని బాపూజీనగర్‌లో కర్ణాటక మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు ఒకటవ పట్టణ పోలీసులు దాడులు నిర్వహించి 458 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని వ్యక్తిపై కేసునమోదుచేశారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలుతీసుకుంటామని పోలీసులుహెచ్చరించారు. ఈ దాడుల్లో ఒకటవ పట్టణ ఎస్ఐ హరుణ్‌బాష, సిబ్బందినరేష్, అనిల్, వెంకటరామిరెడ్డి, గోపాల్, శివ, మహాలింగ, గురు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష

సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

శెట్టూరు, జులై 25 ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టినట్టు జెడ్పిటిసి మంజునాథ్, మాజీ మండల కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి జేఏసి కన్వీనర్ తిమ్మరాజు తెలిపారు. మంగళవారం మండల కేంద్రం శెట్టూరులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ.. అర్హత ఉన్నా కూడా ప్రభుత్వ పథకాలకు దూరంగాఉన్న వారిని గుర్తించి ఈ సురక్ష క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే 150 మంది అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ క్యాంపులో అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ది అందని వారుంటే వారిని వాలెంటీర్లు గుర్తించి కావలసిన సర్వీసులు పరిష్కారానికి కావాల్సిన పత్రాలు సేకరిస్తారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శివన్న యాదవ్, వైసీపీ నాయకుడు పోస్ట్ రామకృష్ణ, శ్రీనాథ్‌రెడ్డి, గ్రామ సర్పంచు కుమార్ గోపి యాదవ్, విస్తరణ అధికారి రఘురామరావు, డిప్యూటీ తహశీల్దారు మహేశ్వర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి, వ్యాసరావు, విఆర్ఓ తిప్పేస్వామి, డిజిటల్ అసిస్టెంట్ నాగరాజు, గ్రామ వాలెంటీర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సంస్థల బంద్ విజయవంతం

విద్యాసంస్థల వద్ద విద్యార్థి సంఘాల నాయకులు

చిలమత్తూరు, జులై 25 ప్రభాత వార్త : రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై టిఎస్ఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎస్‌యువై ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. ఇందులో భాగంగా చిలమత్తూరు మండల వ్యాప్తంగా వున్నటువంటి ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్రకుమార్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, అసెంబ్లీ ఉపాధ్యక్షులు సతీష్‌కుమార్, చిలమత్తూరు మండల అధ్యక్షులు జితేంద్ర, మారుతి, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు. బంద్‌కు సహకరించిన పాఠశాలల యాజమాన్యానికి, విద్యార్థులకు ధన్యవాదాలు తెలియచేశారు.

కొండూరులో జగనన్న సురక్ష

దృవీకరణపత్రాలను అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, జులై 25 ప్రభాతవార్త : ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు తీసుకెళ్లడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైసిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం లేపాక్షి మండలంలోని కొండూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 11 రకాల సేవలకు సంబంధించిన దృవీకరణపత్రాలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న సురక్ష ద్వారా 11 రకాల దృవీకరణపత్రాలను పొందవచ్చని ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, వైస్ఎంపిపి అంజనరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, ఎంపిటిసి అశ్వర్థప్ప, తహశీల్దార్ బాబు, ఎంపిడిఓ నరసింహనాయుడు, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై ఎస్సీ,ఎస్టీ జేఏసి నిరసన

నిరసన తెలుపుతున్న దృశ్యం

కంబదూరు, జులై 25,ప్రభాతవార్త : మణిపూర్‌లో మహిళలను వివస్త్రగా ఊరేగించిన ఘటనను ఖండిస్తూ కంబదూరు, కురాకులపల్లిఓ ఎస్సీ, ఎస్టీ జేఏసి దళిత సంఘాల మండల అధ్యక్షులు డాబా రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోషులను కఠినంగా శిక్షించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనిరసనలో జేఏసిమండల ప్రధానకార్యదర్శి నాగరాజు, నరసింహులు, అండేపల్లినాగన్న, సుబ్బారాయులు, లక్ష్మక్క, భూలక్ష్మి పాల్గొన్నారు.

ఏకలవ్య విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వినతి

వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

కంబదూరు, జులై 25, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఏకలవ్య విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఎస్సీ, ఎస్టీ జేఏసి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సంచాయతీ సెక్రటరీ రాఘవేంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ గంగాధర, ఎస్సీ, ఎస్టీ జేఏసి మండల అధ్యక్షుడు డాబా రమేష్, సుబ్బారాయుడు, జేఏసి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, నరసింహులు, మారెన్న, అండేపల్లి నాగన్న పాల్గొన్నారు.

పట్టుబడ్డ మద్యాన్ని ధ్వంసం చేసిన సెబ్ పోలీసులు

కర్ణాటక మద్యంను ధ్వసం చేస్తున్న దృశ్యం

కంబదూరు, జులై 25, ప్రభాతవార్త: కంబదూరు సెబ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ కర్ణాటక అక్రమ మద్యాన్ని సెబ్ పోలీసులు మంగళవారం ధ్వంసం చేశారు. సెబ్ అడిషినల్ ఎస్పి రామకృష్ణ, సిఐ మొహద్దీన్ బాషా, ఎస్ఐ పవన్ ఆధ్వర్యంలో గతంలో 17 కేసుల్లో స్వాధీనం చేసుకోన్న 193 లీటర్ల మద్యాన్ని వాహనం ద్వారా తోక్కించి ధ్వంసం చేసినట్లు మీడియాకు వెల్లడించారు. అనంతరం సెబ్ అడిషినల్ ఎస్పి స్టేషన్‌ను తనఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కర్ణాటక మద్యం రవాణాకు ఎవరైనా ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మణిపూర్ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాని రాజీనామా చేయాలి
- సిపిఐ డిమాండ్

ప్రధాని దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న సిపిఐ నాయకులు

పుట్టపర్తిటౌన్, జులై 25, ప్రభాతవార్త : మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండకు ప్రధాని నరేంద్ర మోడి బాధ్యత వహించి రాజీనామా చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం గణేష్ కూడలి వద్ద సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సమైక్య నాయకులు ప్రధాని మోడి దిష్టబొమ్మను దగ్ధంచేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ, బిజెపి రెండు తెగల మధ్య కులచిచ్చు రేపి మారణ హంసాకాండకు పూనుకుందన్నారు. సభ్యసమాజం ఇంతదారుణం జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరాచక శక్తులను అణచివేయడంలో పూర్తిగా విఫలమైయ్యాయన్నారు. ప్రజాస్వామ్యంలో అందరూ ఈ హింసాకాండను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్యదర్శి ఆంజనేయులు, మహిళాసమాఖ్యనాయకురాలు జయలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గంగాధర్, గిరిజనే సమైక్య రాష్ట్ర నాయకులు రామాంజినేయులు, గౌస్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎపి ఓపెన్ స్కూల్ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

కొత్తచెరువు, జులై 25, ప్రభాతవార్త : గత నెల జూన్ 26 నుండి జులై 04వ తేది వరకు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను మంగళవారం మధ్యాహ్నం ఎపి స్కూల్స్ సొసైటీ డైరెక్టర్ డా.కె.వి.శ్రీనివాస్ రెడ్డి విడుదల చేసినట్లు శ్రీసత్యసాయి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్, ఎడి-3 లాజర్ తెలియజేశారు. శ్రీసత్యసాయి జిల్లాలో ఓపెన్ స్కూల్ 10వ తరగతిలో 544 మంది సప్లిమెంటరీ పరీక్షలు రాయగా, 430 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 79.04 శాతంగా నమోదైంది. అలాగే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు 695 మంది పరీక్షలు రాయగా, 525 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తీర్ణత శాతం 75.54%గా నమోదైంది. జులై 27 నుండి రీ కౌంటింగ్, లేదా రీ వెరిఫికేషన్‌కు సంబంధించి ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని సూచించారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

విద్యుద్ఘాతంతో మృతిచెందిన ఆవు

కొత్తచెరువు, జులై 25, ప్రభాతవార్త : మండల పరిధిలోని లోచర్ల గ్రామంలో మంగళవారం విద్యుద్ఘాతానికి గురై ఆవు మృతి చెందిన సంఘటనచోటుచేసుకుంది. బాధితులు అందించిన వివరాల మేరకు లోచర్ల గ్రామంలో చెరువుకు సమీపంలోని పాడుపడిన చేదబావి వద్ద మేతకని వెళ్ళి బోరు బావి వద్ద ఉన్న స్టార్టర్‌ను తాకడంతో వెంటనే విద్యుద్ఘాతానికి గురై మృతి చెందడం జరిగింది. దీంతో ఆవు యజమాని కిత్తర ఆదినారాయణకుమారుడు కిత్తరనారాయణ స్వామి పాడి పశువునేజీవనాధారం చేసుకొని జీవనం వెళ్ళదీస్తుండగా విద్యుద్ఘాతంతో రూ.50 వేలు విలువ చేసే ఆవు మృతితో జీవనాధారం కోల్పోయినట్లు అయ్యింది. ఈ పాడి రైతును ప్రభుత్వం తగిన సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

డిమాండ్లను తీర్చాలంటూ వినతి పత్రం ఇస్తున్న టీఎస్ఎస్ఎఫ్ అధ్యక్షులు హరీష్

రొద్దం, జూలై 25,ప్రభాతవార్త: సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలంలో టీఎస్.ఎస్.ఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎస్‌యూఐ, ఏఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. అమ్మ ఒడి పథకాన్ని కుటుం బంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి ఇవ్వాలి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యహ్నం భోజన పథకం కోనసాగించాలి, ఎస్.ఈ.పీ-20 రద్దు చేయాలి, హస్టల్ విద్యార్థులకు పెరిగిన నిత్యవసర ధరలు అనుగునంగా మెస్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచాలి, కార్పోరేట్ కళాశాలలో పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి విద్యాహక్కుచట్టాన్ని అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన, వసతి ధీవెన ఫీజు రియంబర్స్‌ంట్ బకాయిల నిధులను తక్షణమే విడుదల చేయాలి. డిగ్రీ విద్యా విధానంలో ప్రవేశ పెడుతున్న మేజర్ మైనర్ సబ్జెక్టు విధానాన్ని విరమించుకోవాలి, విశ్వ విద్యాలయాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తి చేయాలి, విశ్వ విద్యాలయాల అభివృద్ధికి 200 కోట్లు నిధులను కేటాయించాలి, రాజకీయ జోక్యాన్ని నివారించి యూనివర్సిటీల స్వయం ప్రతిపక్షిని కాపాడాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు మోగ డీఎస్సి నిర్వహించాలి, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వెనుకబడిన హాస్టల్స్ మౌలిక వసతులు కల్పించాలి కుక్ కమిటి వాచ్మెన్ ఫోట్లులను వెంటనే భర్తి చేయాలి. పది రకాల న్యాయమైన డిమాండ్లతో ఐక్యవిద్యార్థి సంఘాలఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గంలో బంద్ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఎఫ్ పెనుకొండ అధ్యక్షులు పార్థ యాదవ్, టీఎస్ఎస్ఎఫ్ ఇల్లా అధికార ప్రతానిధి హరీష్, రొద్దం మండల అధ్యక్షులు నరేష్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల బంద్ చేసిన ఎఐఎస్ఎఫ్ నేతలు

బంద్ నిర్వహిస్తున్న ఎఐఎస్ఎఫ్ నేతలు

బెలుగుప్ప, జులై 25 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్‌పాఠశాలలను ఎఐఎస్ఎఫ్ నాయకులు బంద్ చేశారు. ఈ సందర్భంగాఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చందు, రాజేష్‌లు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో వసతి గృహాలు, ప్రైవేట్ పాఠశాలల కన్నా ఎక్కువగా ఉండాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని హాస్టలులో పని చేసే వార్డెన్లు తదితర ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉద్యోగుల, ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించి వారికి సంబంధించిన పుస్తకాలను అందజేయాలని అందులో భాగంగా యూనివర్సిటీలో పని చేసే లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

6.20 లక్షలకు టెంకాయలు వేలం

మృతి చెందిన టీడీపీ నాయకుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, జులై 25 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలం, కుర్లపల్లి తాండాకు చెందిన టిడిపి నాయకుడు రాజునాయక్(40) ఉదయం గుండెపోటు రావడంతో అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వైద్య చికిత్సల నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ రాజునా యక్ మృతి చెందారు. ఈ విషయం తెలిసిన మాజీ మంత్రి పరిటాల సునీత రాజునాయక్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మృతి చెందిన టీడీపీ నాయకుల కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

మృతుడు రాయపాటి శివకుమార్ కుటుంబాన్ని పరామర్శించిన : కనగానపల్లి మండలంలో చంద్రచర్ల గ్రామానికి చెందిన రాయపాటి శివకుమార్ (32) షార్క్‌సరూ ర్జ్టతో విద్యుత్ షాక్‌కు గురై కిందపడిపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శివకుమార్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత మండల నాయ కులతో కలిసి శివకుమార్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

పేదలకు మేలు చేయడమే జగనన్న సురక్ష లక్ష్యం,
ప్రజాప్రతినిధులు, అధికారులు.

అనంతపురం రూరల్,జూలై25ప్రభాతవార్త:

రాష్ట్రంలోని పేద ప్రజలకు మేలు చేయడం కోసమే జగనన్న సురక్ష పథకంను సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకరావడం జరిగిందని ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారు.జగనన్న సురక్ష కార్యక్రమం మంగ ళవారం రాచానపల్లి పంచాయితీలోని సచివాలయంలో సర్పంచ్ అంజి నేయులు యాదవ్,ఎంపిటిసి గౌస్ అధ్యక్షతన అధికారులు మల్లికార్జున, వై.పుల్లయ్య ,భాష నిర్వహించి ప్రభుత్వం అందించే వివిధ రకాల పత్రాల మంజూరుకు ధరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు అయిన పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న ఉద్యశ్యంతో సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకంను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఫలానా సేవలు, ఫలానా పథకం లబ్ది అందలేదనిచెప్పే అవకాశం ఉండకూడదని వారం రోజులు పాటు ప్రతి ఇంటికి వచ్చి మీ సమస్యలు తెలుసుకోవడం జరుగు తుందని ప్రజలకు తెలిపారు.ఈ పథకంలో 11 రకాల సేవలు ప్రజలకు ఉచితంగా అందివడం జరుగుతుందని కుల,ఆదాయ, జనన, మరణ,వివాహ, కుటుంబ సభ్యుల,ధ్రువీకరణ పత్రాలు,మ్యుటేషన్ లావాదేవీలు, ఆధార్‌కు పోన్ నెంబర్ అనుసంధానం,పంట సాగు హక్కు కార్డు,కొత్త రైస్ కార్డు,హౌస్ హోల్డ్ మాపింగ్ గల11 రకాల సేవలు ప్రజలకు ఎటువంటీ రుసుం లేకుండా అందివడం జరు గుతుందని ఇందులో భాగంగా సచివాల యంలో వివిధ రకాల పత్రాలకు 896 మంది ధరఖాస్తు చేసుకోగా ఇందులో 874 మందికి మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ పథకంతో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథ కాలు మరింత చేరువ కావడం జరుగుతుందని కావున ఈ పథకం గురించి ప్రజ లందరు తెలుసు కోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వ రయ్య, జెడ్‌పిటిసి చంద్రకుమార్,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆల మూరు సుబ్బారెడ్డి, ఎంపిటిసి గౌస్, ఉప సర్పంచ్ వరలక్ష్మి, సచివాలయ కన్వీనర్లు ఉట్టీ బాల కృష్ణ, రాకెట్ల రామాంజి నేయులు, రామ్మోహన్‌రెడ్డి,మాజీ ఎంపిపి సూర్యనా రాయణరెడ్డి, నాయకులు వై.రామకృ ష్ణారెడ్డి, పూజారి రామ్మోహన్, జయకృష్ణారెడ్డి, డీలర్లు రామాంజి నేయులు, అశోక్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, విఆర్‌ఓ రమేష్,సచివాలయ సిబ్బంది ప్రణతి,రూప,రజీత, శివశం కర్, రామకృష్ణా, రజీయ, కార్యకర్తలు,వలంటరీల తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఓ వై.పుల్లయ్య.

వైకాపా అరాచకలకు త్వరలో బుధిచెపుతాం
ఎరుకుల రామన్న కుటుంబానికి అండగా ఉంటాం,
టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజినేయులు.

అనంతపురం రూరల్,జూలై 25 ప్రభాతవార్త:

రాష్ట్రంలో,రాప్తాడు నియోజకవర్గంలో వైకాపా ఆరాచకలు రోజురోజు పెరిగిపోతున్నాయని వారి ఆరాచకలకు త్వరలో బుధిచెపుతామని టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజినేయులు,కుల సంఘం నాయకులు సాకే చిరంజీవి,ఉమామహేశ్వరి,మంగా గంగన్న తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముక్తాపురం గ్రామానికి చెందిన ఎరుకుల రామన్నకు సంబందించిన 500 మామిడి చెట్లను బోయ కులస్థులు వైకాపా నాయకులు అండతో నరికేయాడాని మేము తీవ్రంగా ఖడించడం జరుగు తుందన్నారు. ఈ భూమి మాది అంటు గత రెండు సంవత్సరాలుగా గొడ వలు చేస్తుండంతో ఎరుకుల రామన్న హైకోర్టును ఆశ్రయించడంతో ఆ భూ మిపై గిరిజన కులస్థులకే హక్కు ఉందని ఉత్తర్వులు ఇచ్చిన వాటీని పాటించకుండా బోయ కులానికి చెందిన వారు ఎరుకుల రామన్న భూమిలో గల 500 మామిడీ చెట్లను రాత్రికి రాత్రే నరికేశి నీచ సంస్కృతికి పాల్పడడం చిగ్గుచెటన్నారు. 500 మామిడీ చెట్లను నరికేయడంతో ఆయనకు దాదాపుగా రూ.10 లక్షలు ఆస్థి నష్టం జరిగిందని కావున ప్రభుత్వం ఎరుకుల రామ న్నను ఆదుకుని దోషులను కఠినంగా శిక్షించి వారిపైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎరుకుల రామన్నకు ప్రభుత్వం న్యాయం చేయకపోతే భాధితునికి అండగా ఉండి ఆయ న తరుపున పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎరుకుల సంఘాల నాయకులు ముత్యాలమ్మ,నగేష్, శివ,కుమార్, నాగేంద్ర, ఎర్రిస్వామి, మారుతి, పెద్ద ఎత్తున కులస్థులు పాల్గొన్నారు.

రామన్న కుటుంబాని పరామ ర్శిస్తున్న ఎరుకుల సంఘాల నాయకులు

నూతన ఆరోగ్య ఉప కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే అనంత

అనంతపురం రూరల్,

జూలై 25 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీ సచివాలయం 1లో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రంను అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి,స్థానిక సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,ఎంపిటిసిలు,వార్డు సభ్యులు, నాయకులు, అధికారు లతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యంపై అధిక దృష్టి సాధి ంచి ప్రతి పేద ప్రజలు ఆరోగ్యంగా జీవించడం కోసం వారికి మేరుగైన అందిం చలనే ఉద్యశ్యంతో ప్రతి గ్రామ సచివాలయం పరిధీలో ఒక ఆరోగ్య ఉప కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని కావున ప్రజలందరు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికా రులు,కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది, వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆరోగ్య ఉప కేంద్రంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

అనంతపురం కల్చరల్, జులై 25 ప్రభాతవార్త

అనంతపురం టౌన్ మొదటి రోడ్డులోని శారద నగరపాలక బాలిక ఉన్నత పాఠశాలలో 2022-23 సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్‌లో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులు ఎస్.భార్గవి-568, ఇ.కీర్తన -567, ఇ.వెన్నల -564ను అభినందిస్తూ ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు, ఆదరణ సేవా హోం ఆధ్వర్యంలో 3000, 1000 రూపాయలు నగదు ప్రోత్సాహాన్ని హెడ్‌మాస్టర్, ఉపాధ్యా యుల ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యులు చైర్మన్ లాల్ బాష్ణా, వైస్ చైర్మన్ ముంతాజ్ విద్యార్థులకు అందించడం జరిగింది. తమ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సహిస్తున్నందుకుగాను హెచ్ఎం రమాదేవి, ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విద్యార్థులు ఇలాగే ఇక ముందు కూడా మంచి మార్కులు సాధించాలని కోరుకుంటూ వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు.

ప్రోత్సాహకాలను అందజేస్తున్న ట్రస్టు సభ్యులు, హెచ్ఎం తదితరులు

రాష్ట్ర బెస్త సాధికార కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం

శింగనమల, జులై 25 ప్రభాతవార్త

కృష్ణ జిల్లాలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర బెస్త సాధికార కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహజంచారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర బెస్త సాధికార కమిటీ అధ్యక్షులు వై. రామ్ ప్రసాద్‌లు హాజరయ్యారు. అనంతపురం జిల్లా నుంచి శింగనమల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు నారాయణస్వామి, అనంతపురం పార్లమెంట్ బెస్త సాధికార కమిటీ అధ్యక్షులు బెస్త అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బెస్త నారాయణస్వామి

దండు శ్రీనివాసులుకు ఘనంగా సన్మానం

శింగనమల, జులై 25 ప్రభాతవార్త

తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులును మంగళవారం జిల్లా కేంద్రంలో శ్రీకోదండ రామస్వామి చెక్కభజన వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.కుళ్లాయప్ప ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో వెన్నెల కృష్ణ, దాసరి గంగాధర్, చెక్కభజన సీనియర్ గురువు కుళ్లాయప్ప, టిఎన్ఎస్ఎఫ్ బండి పరుశురామ్, బిసి సెల్ ప్రతినిధి బండి పరుశురామ్, డి.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దండు శ్రీనివాసులును సన్మానిస్తున్న దృశ్యం

సిహెచ్‌సిని తనిఖీ చేసిన కేరళ వైద్య బృందం

రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకుంటున్న దృశ్యం

సిహెచ్‌సి వైద్య సిబ్బందితో సమావేశమైన దృశ్యం

శింగనమల, జులై 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్‌ను కేరళ వైద్యసి బ్బంది తనిఖీ చేశారు. మంగళవారం కేరళ నుంచి పాపులేషన్ రీసెర్చ్ సెంటర్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారు డాక్టర్ సురేష్‌కుమార్, డాక్టర్ అనిల్ కుమార్ ఆసుపత్రిలోని వైద్య సదు పాయాలను, గదులను అందుతున్న వైద్య సేవలు, రికార్డులు తనిఖీ చేశారు. మందులు, ఆసుపత్రిలో జరుగుతున్న ఆపరేషన్ల గురించి అడిగి తెలుసుకున్నారు. సిహెచ్‌సి సూపరింటెండెంట్ డా.రమణా నాయక్‌ను అడిగి ఆసుపత్రిలో అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో ఉపయోగిస్తున్న వైద్య పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజేంద్ర, డాక్టర్ రమ్య, డా.రంగ, ఫార్మాసిస్టు ఉమా, హెడ్ నర్సు వరలక్ష్మి, హెచ్‌డిఎస్ సిబ్బంది, డా.శివశంకర్‌రెడ్డిలు పాల్గొన్నారు. వారి వెంట డిఎం అండ్ హెచ్ఓ ఆఫీసు నుంచి మారుతి ప్రసాద్‌లు పాల్గొన్నారు.

కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో అదనపు గదులు ప్రారంభం
- డాక్టర్ రమణానాయక్

శింగనమల, జులై 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో ఇటీవల 2.62 కోట్లతో నూతనంగానిర్మించిన అదనపు గదులను ప్రారంభిస్తున్నట్లు డాక్టర్ రమణానాయక్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గౌతమి, ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబ శివా రెడ్డి చేతులు మీదుగా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

డాక్టర్ రమణానాయక్

మంత్రి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడు

అనంతపురం కల్చరల్, జులై 25 ప్రభాతవార్త

రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడు తున్నారని, ఆయనకు తక్షణమే మానసిక వైద్య నిపుణులతో వైద్యం చేయించాల్సిన అవసరం ఉందని అమరావతి బహిరంగ సభలో స్పష్టమైందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కింద ఇప్పటి వరకు ఎంత మంది లబ్దిదారులకు గృహాలు నిర్మించి ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేని ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తుంటే వేదికపైనే ముసిముసి నవ్వులు నవ్వడం ఆయన పైశాచికత్వానికి నిదర్శనం అన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను మరొకసారి దూ షిస్తే జోగి రమేష్ జాగ్రత్త జన సైనికులు వీర మహిళలు నీకి బడిత పూజ చేస్తారని పత్తి చంద్రశేఖర్ హెచ్చరించారు.

పత్తి చంద్రశేఖర్

బెస్త సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులుగా చేపల హరి

అనంతపురం కల్చరల్, జులై 25 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్న చేపలహరికి ఆ పార్టీ సముచిత స్థానం కల్పించింది. పార్టీ బలోపేతానికి హరి చేసిన సేవలను గుర్తిస్తూ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర చేపల హరిని బెస్త సాధికార కమిటీ రాష్ట్ర సభ్యునిగా నియమించారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి బెస్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చేపల హరి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

చేపల హరి

వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు
- తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న

అనంతపురం అర్బన్, జులై 25 ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు తెలుగు మహిళా అధ్యక్షురాలుగా వంగల పూడి అనిత ఆదేశాల మేరకు, స్థానిక మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశానుసారం మంగళవారం 48వ డివిజన్‌లో మహాశక్తి కార్యక్రమం తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో జరిగింది. టి.స్వప్న మీడి యాతో మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం చంద్ర బాబు నాయుడు మహిళల కోసం బ్రహ్మాండమైన మేనిఫెస్టోను రిలీజ్ చేశారన్నారు. మేనిఫెస్టో గురించి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి మహిళకు తెలియజేశామన్నారు. దీంతో మహిళల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. మహిళల నుంచి కచ్చితంగా రానున్న ఎలక్షన్లలో చంద్రబాబు నాయుడుని గెలిపించు కుంటా మని ప్రతి ఒక్కరూ మాటిస్తున్నారు. అభివృద్ధి అనేది చంద్రబాబు నాయుడుకే సాధ్యమని చెప్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంతోనే మన భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దేవళ్ల మురళీ, 48వ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, బాల, ఓం నమశ్శి వాయ, జెఎం బాషా, గోపాల్‌గౌడ్, వన్నూరు, నల్లప్ప, ఓబులేసు, నంద, లక్ష్మినారాయణ, రమేష్, మూర్త, సల్మాన్, కనుమ చౌదరయ్య, మనిరవి, తెలుగు మహిళలు నగర మహిళా అధ్యక్షు రాలు విజయశ్రీ, తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి హసీనా, జానకీ మణెమ్మ, కంతా దేవి, కవిత, మహేశ్వరి, వెంకట లక్ష్మి, వరాలు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తదితరులు

అర్హుల తలుపు తట్టెందుకే జగనన్న సురక్ష ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

మాట్లాడుతున్న ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎం పిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

రాప్తాడు, జులై 25 ప్రభాతవార్త

మండల పరిధలోని మరూరు గ్రామంలో ఎంపిడిఓ సాల్మన్ రాజ్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. నోరు తెరిచి అడగలేని, అర్హత ఉండి పొరపాటున ఎక్కడైనా మిగిలిపోయిన అర్హులను కూడా తలుపుతట్టి మరీ మంచి చేసే కార్యక్రమంను జగనన్న సురక్ష అని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులకు కుల, ఆదాయ తదితర ధ్రువ పత్రాలను అందజేస్తూ.. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పసుపుల హేమావతి ఆది, వైస్ ఎంపిపి బోయ రామాంజినేయులు, మండల కన్వీనర్ జూటూరు శేఖర్, మరూరు చెన్నారెడ్డి, నారాయణస్వామి తదితర వైఎస్ఆర్‌సిపి ముఖ్య నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం జగనన్న సురక్ష
- నార్పల సత్యనారాయణరెడ్డి

నార్పల రూరల్,

జూలై 25 ప్రభాతవార్త

నిరుపేదలకు వరం జగనన్న సురక్ష కార్యక్రమమని మార్కెట్‌యార్డుమాజీచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రం లోని అంబేద్కర్ కాలనీలోని సచివాలయం-2లో జగనన్న సురక్ష కార్ యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నార్పల సత్యనారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత వున్న ఏ ఒక్క లబ్దిదారుడు పథకాలు అందకుండా మిగిలిపోకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్య క్రమం చేపట్టిందని సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ మైసూరారెడ్డి ప్రజలకు తెలియచేశారు. సచివాలయం-2కు సంబంధించి 381 దృవీకరణ పత్రాలను ప్రజలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సునీలా సుప్రి య, ఉపసర్పంచు గవ్వల శ్రీరాములు, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనాయుడు, సిఎల్‌టిటి రాజశేఖర్, వైసిపి కార్యకర్తలు మనీల శివయ్య, చికెన్ గోపాల్, పల్లె భాస్క ర్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న నార్పల సత్యనారాయణరెడ్డి

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించం
- వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య

అనంతపురం సిటీ, జులై 25 ప్రభాతవార్త

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య హెచ్చరించారు. జిల్లా వైకాపా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారిరంగయ్యపై సోషల్ మీడి యాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వైసీపీ కార్యకర్త తలారి భయన్నను పార్టీ నుంచి బహిష్క రిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు ఇతరాత్ర నేతల పై ఎవరూ వ్యక్తిగత విమర్శలు చేసినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న తలారి భయన్నను రాష్ట్ర కమిటీ సూచనల మేరకు పార్టీ నుంచి సస్పెండ్ చేశామని ఆయన స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న పైలా నరసింహయ్య

ఘనంగా వీడ్కోలు కార్యక్రమం
- సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు పలికిన జూనియర్లు

ఎస్కేయూ,జూలై 25, ప్రభాతవార్త:

శ్రీకృష్ణదేవ రాయ యూనివర్సీటీ రాజనీతి శాస్త్ర విభాగంలో సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఘనంగా వీడ్కోలు కార్యర్మమం నిర్వహించారు. మంగళవారం రాజనీతి శాస్త్ర విభాగం విద్యార్థులు విభాగాన్ని పూలతో, రంగవల్లులతో ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు.సీనియర్ విద్యార్థులకు జూని యర్ విద్యార్థులు వీడ్కోలు పలికారు.రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాజనీతి శాస్త్ర విద్యార్థులకు అనేక అవకా శాలున్నాయని,గ్రూప్స్ సాధనలో ఎప్పుడూ మన విద్యార్థులే ముందంజలో ఉంటారని పేర్కొన్నారు.కాలం విలు వైనదని,ప్రతి నిమిషం సద్వినియోగం చేసుకోవాలని,ఉన్నత స్థితిలోకి రావాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో ఫ్యాకల్టీ,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వీడ్కోలు కార్యక్రమం దృశ్యం

అర్హులందరికీ ధృవీకరణపత్రాలు - ఎంపిపి యోగేశ్వరి

మాట్లాడుతున్న ఎంపిపి యోగేశ్వరి

ధృవీకరణపత్రాలు అందజేస్తున్న దృశ్యం

శింగనమల, జులై 25 ప్రభాతవార్త

జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులందరికీ ఉచితంగా 11 రకాల ధృవీకరణపత్రాలు మంజూరు చేస్తున్నట్లు ఎంపిపి యోగేశ్వరి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని రాచేపల్లి గ్రామ పంచాయితీలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి యోగేశ్వరి అర్హులకు ధృవీకరణపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో నిదనవీడ గ్రామ సర్పంచు శ్యామలమ్మ, ఎంపిటిసి సునీత, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, వైసీపీ నాయకులు నారాయణరెడ్డి, రామాంజినేయులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జోగి రమేష్ భాష భద్రం..
- జనసేన రాష్ట్ర కార్య నిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్

అనంతపురం అర్బన్, జులై 25 ప్రభాతవార్త

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ద్వారా రాష్ట్ర ప్రజలకు ఎన్ని గృహాలు కట్టించారో స్పష్టమైన సమాధానం చెప్పేందుకు దిక్కులేదు గానీ జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్‌ను దుర్భాషలాడే అంత స్థాయి నీకుందా జోగి రమేష్ అని జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. హౌసింగ్ శాఖ మంత్రి జోగి రమేష్ పవన్ కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. నగరంలోని ఆ యన వ్యక్తిగత కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పదరాని పాట్లు పడుతున్నారన్నారు. ఒక మంత్రి స్థాయిలో జోగి రమేష్ ప్రతిపక్ష నాయకులను నోటికొచ్చినట్లు దుర్భాషలాడుతుంటే.. అదే వేదికపై కూర్చున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముసి ముసి నవ్వులు నవ్వుతూ పైశాచిక ఆనందం పొందడం సిగ్గు చేటు అన్నారు. జోగి రమేష్ మరొక్కసారి పవన్ కళ్యాణ్‌ను అనవసరంగా దుర్భాషలాడితే రాష్ట్ర ప్రజలే నిన్ను తరిమి తరిమి కొడతారని భవాని రవికుమార్ హెచ్చరించారు.

భవాని రవికుమార్

స్పాట్ అడ్మిషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

నార్పల రూరల్,

జూలై 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బి.పప్పూరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపిపి, బైపిపి గ్రూపుల్లో వున్న ఖాళీలకు 10వ తరగతి ప

04ATP25_04ATP25.qxd 25-07-2023 PM 11:11 Page 1

అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యం

రుద్రంపేట బ్రిడ్జ్‌ను 3 నెలలలో ప్రజలకు అందిస్తాం - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి,

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

వివిధ రకాల పత్రాలను అర్హులకు అందజేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జూలై 25 ప్రభాతవార్త:
రాష్ట్రంలోని అర్హులైన పేద ప్రజలందరికి ప్రభుత్వ పథకాలు అందించడమే సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని,అదేవిధంగా రుద్రంపేట సమీపంలో నిర్మిస్తున్న బ్రిడ్జ్‌ని మూడు నెలలలో ప్రజలకు అందజేస్తామని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం రుద్రంపేట పంచాయితీలోని సచివాలయం1లో సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినాయణ నాయక్ అధ్యక్షతన అధికారులు శ్రీధరమూర్తి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి హాజరై ప్రభుత్వం అందించే వివిధ రకాల పత్రాల మంజూరుకు దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు అయిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న ఉద్యశ్యంతో సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకంను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఫలానా సేవలు, ఫలానా పథకం లబ్ది అందలే దనిచెప్పే అవకాశం ఉండకూడదని వారం రోజులు పాటు ప్రతి ఇంటికి వచ్చి మీ సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని ప్రజలకు తెలిపారు.ఈ పథకంలో 11 రకాల సేవలు ప్రజలకు ఉచితంగా అందివడం జరుగుతుందని కుల,ఆదాయ,జనన,మరణ, వివాహ, కుటుంబ సభ్యుల ,ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్ లావాదేవీలు,ఆధార్‌కు పోన్ నెంబర్ అనుసంధానం,పంట సాగు హక్కు కార్డు,కొత్త రైస్ కార్డు,హౌస్ హోల మాపింగ్ గల11 రకాల సేవలు ప్రజ లకు ఎటువంటీ రుసుం లేకుండా అందివడం జరుగుతుందని ఇందులో భాగంగా సచివాలయం1లో వివిధ రకాల పత్రాలకు 1131 మంది ధరఖాస్తు చేసుకోగా వీరి అందరికి మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ పథకంతో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ కావడం జరుగుతుందని కావున ఈ పథకం గురించి ప్రజలదరు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రవ ంలో జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య,వైఎస్ ఎంపిపి బాలాజీ, జేసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సలమ మండలి చైర్మన్ సుబ్బా రెడ్డి ,నగర అధ్యక్షురాలు కృష్ణవేణీ, పంచాయితీ కార్యదర్శి నరసింహా రెడ్డి, ఎంపిటీసిలు నారాయణమ్మ, మహబూ బ్‌బీ, ఓంప్రకాష్‌రెండ్డి,మాజీ ఎంపి టిసి రాఘవరెడ్డి, విఆర్‌ఓ ఆనంద్ రావు, నాయకులు చంద్రశేఖ ర్‌రెడ్డి, విజయ్, సాధిక్, లక్ష్మినారాయణ, వెంకటేష్ నాయక్, నాగరాజు నాయక్, రామ మూర్తి, అక్కులప్ప,చెన్న కేశవ, రాజు నాయక్, వడ్డే రమణ,వడ్డే రామా ంజినేయులు, ముత్యాలు, నాగేష్, నారాయణరెడ్డి, పద్మావతి, లక్ష్మి,ర హంతుల్లా, శివారెడ్డి, వార్డుసభ్యులు సిరోమణీ, గోవింద్, సుభద్రమ్మ, నాగరాజు, అంజి, సుధాకర్, పరదామ, అవంతి, సచివాలయ సిబ్బంది శ్రావణ్, నారాయణరెడ్డి, అనిత, నల్లప్పరెడ్డి, కార్తీక్, గౌతమ్‌రెడ్డి,శ్రీకళ, మధన్‌మోహన్‌రెండ్డి, రవితేజ, రాజేశ్వరి, మాధవి, యర్రమ్మ, జయశ్రీ, సింధూరరెడ్డి, శ్యామల,శిరీష.శిరీష. మంజుభార్గవి,రామదేవి ,ప్రశాంతి ,సుభా సీణీ, ఆనుప, నాగరాజు,సరోజమ్మ, స్వర్ణ,సుధారాణీ,పలంటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెకెండరీ,ప్రైమరీ వేరుశన ప్రాసెసింగ్ యూనిట్ల మంజూరు

- ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.అరున్ బాబు,ప్రజా ప్రతినిధులు, అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా,జులై 25, ప్రభాతవార్త ప్రతినిధి:
శ్రీసత్యసాయి జిల్లాలోని సికెపల్లి, ధర్మవరం ప్రాంతాలలో వేరుశనగ సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లను మంజూరు చేసి శ్రీకారం చుట్టడంతో పాటు మంగళవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించినందుకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి శ్రీసత్యసాయి జిల్లా రైతాంగం, ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి రూ.1719 కోట్లతో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో తలపెట్టిన 11 ఆహార శుద్ధి ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని పుట్టపర్తి కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్ హాలు నందు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఉభయ జిల్లాల ప్రజాపరిషత్ ఛైర్‌పర్సన్ బోయగిరిజమ్మ, జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుబ్బారావు, జిల్లా అగ్రిబోర్డు ఛైర్మన్ ఎ.వి.రమణారెడ్డి, సికెపల్లి జడ్పిటిసి మెట్టు గోవిందారెడ్డి, సికెపల్లి ఎంపిపి మజ్జిగ అంజలిలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. జిల్లాలోని ధర్మవరం మండలం చిగిచెర్లలో సుమారు రూ.72 కోట్లతో వేరు శనగ సెకండీ ప్రాసెసింగ్ యూనిట్, సికెపల్లి మండల కేంద్రానికి రూ.5.5 కోట్లతో ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్ (టింబక్ట్ కలెక్టివ్ ధరణి సొసైటీ)లు మంజూరుచేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కూరగాయలు, పండ్లు,గ్రేడింగ్, ప్యాకింగ్ వసతుల కేంద్రాలు నెలకొల్పడంతో ప్రభుత్వం ద్వారా రైతులు తమకు జరుగుతున్న మేలు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వేరుశనగ ప్రాసెసింగ్‌కు సంబంధించి విలువ ఆధారిత ఉత్పత్తులు అయిన చిక్కి, నూనె, పీనట్ బటర్, రోస్టర్ సాల్టెడ్ పీనట్స్ తయారీ ఇతరాత్ర ఉత్పత్తుల కేంద్రం నెలకొల్పడం వల్ల దాదాపు 15 వేలమంది రైతులు ఎంతో లబ్దిపొందనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతేకాక ఈ యూనిట్ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. జిల్లాలో రైతులు వ్యవ సాయంపై ఆధారపడి ఉన్నారని, దాదాపు రెండున్నర లక్షల టన్నుల్లో వేరుశనగ ఉత్పత్తి జరుగుతున్న తరుణంలో ఈ యూనిట్ల ద్వారా రైతులకు మార్కెటింగ్ పరమైన ఇబ్బందులనుండి ఎంతో ఉపశమనం లభిస్తుందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఎడిఎ కృష్ణ య్య, ఉద్యాన శాఖ అధికారి అమరేశ్వరీ, జిల్లా ఆహార శుద్ధి పరిశ్రమ రీసో ర్స్ పర్సన్ హరీష్, చిగిచెర్ల, ఉప్పనేసనపల్లిసర్పంచ్ ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

బాలికలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టండి..!

- క్రిస్ట్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ
- క్లాక్‌టవర్ కూడళిలో మానవహారం, తహశీల్దార్ కార్యాలయంవద్ద ఆందోళన
- నిరసనకు సంఘీభావం తెలిపిన ముస్లీంలు, వివిధ దళిత సంఘాలు

ర్యాలీ నిర్వహిస్తున్న క్రిస్ట్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్

అంబేద్కర్ కూడళిలో మానవహారం నిర్వహించిన దృశ్యం

యుపీఎస్ సీఐ వి.హరినాథ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూలై 25 ప్రభాతవార్త
గడిచిన 3 నెలల కాలంగా మణిపూర్‌తోపాటు వివిధ ప్రాంతాల్లో బాలికలు, మహి ళలపై జరుగుతున్న అత్యాచా రాలు, దేశవ్యాప్తంగా క్రైస్తవు లు, మందిరాలపై అధికమైన దాడులను అరికట్టాలని క్రిస్ట్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. దాడులను నిరశిస్తూ అసోసియేషన్ మంగళవారం ఉదయం ఉరవకొండలో స్థానిక కణేకల్లు క్రాస్ రోడ్డు నుండి సంఘీభావం తెలిసిన ముస్లీంలు, వివిధ దళిత సంఘాలతో కలిసి పాత బళ్లారి రోడ్డు గుండా ప్లకార్డులు ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ, క్లాక్‌టవర్ కూడళిలోని రాజ్యాంగ నిర్మాణ డా॥బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మనవహారం నిర్వహిం చింది. అనంతరం ర్యాలీగా మండల తహశీల్దార్ కార్యాలయం చేరుకొని అక్కడ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్య లు మాట్లాడుతూ మణీపూర్ రాష్ట్రంలో సభ్య సమాజం తలదించు కునేలా మహిళలను నగ్నంగా ఊరేగి ంచి అత్యాచారం చేయడం లాంటి అమానవీయ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.
దేశవ్యాప్తంగా మహిళలు, క్రైస్తవులు, మందిరా లకు భద్రత పెంచాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమాల అనంతరం సీఐ వి.హరి నాథ్, డిప్యూటీ తహశీల్దార్ జి.మునీంద్రలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్ట్ క్రిస్టి యన్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు ఆరోగ్యనాథ్, ఉపాధ్యక్షులు ఆనంద్, కార్యదర్శి సుబ్రవ ణ్యం, సహాయ కార్యదర్శి విక్రమ్, కోశాధికారి సురేష్, ఫాస్టర్లు ఇస్మాయిల్, ప్రమీళ జోసఫ్, బెన్సన్, సంతోష్, ఆర్ఎంఎం అధ్యక్షులు రహంతుల్లా, డీజీహెచ్ ఎస్ఎస్ అధ్యక్షులు మీనుగ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండన్న వర్ధంతి

రామగిరి, జులై 25 ప్రభాతవార్త
మాజీ మంత్రి పరిటాల సునీత తండ్రి ధర్మవరపు కొండన్న తృతీయ వర్ధంతిని వెంకటాపురంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లతోపాటు కొండన్న కుమారులు బాలాజీ, మురళీ వారి కుటుంబ సభ్యులందరూ కలిసి ఘాట్ వద్దకు చేరుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన టీడీపీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కొండన్న ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

కొండన్న ఘాట్‌కు పూలమాలలు వేస్తున్న పరిటాల సున్నీత

దేవాదాయశాఖ బోర్డు ఏర్పాటు

. దేవాదాయశాఖ బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం

హిందూపురం, జూలై 25 ప్రభాతవార్త
పట్టణంలోని శ్రీసత్యనారాయణపేటలో కొన్ని రోజులుగా వివాదాస్పదంగా వున్న భూమిలో దేవాదాయశాఖ బోర్డును మంగళవారం ఏర్పాటు చేసింది. శ్రీఅనంతపద్మనాభస్వామి దేవాలయానికి చెందిన భూమిగా ఆ శాఖ అధికారులు పేర్కొనగా కాదు ఇది పట్టాభూమి..కొన్నామని చెబుతూ చిలమత్తూరు వైసిపి ఎంపిపి పోటాపోటీ ప్రెస్‌మీట్లు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆ స్థలంలో దేవాదాయశాఖ ఈ స్థలం తమదేనని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసింది.

ఆర్డిటి పశు సంక్షేమానికి ఎడబ్ల్యూబిఐ గుర్తింపును ఇవ్వండి

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపి తలారి రంగయ్య

అనంతపురం, జులై 25 ప్రభాతవార్త బ్యూరో
కేంద్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ జాయింట్ కమిషనర్ డా.సుజిత్ కుమార్‌దత్తను అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య మంగళవారం ఢిల్లీలోని వారి కార్యాలయ ంలో కలిసి రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్డిటి) పశు సంక్షేమానికి అనిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా (ఎడబ్ల్యూబిఐ) గుర్తింపు ఇవ్వా లని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డిటి పశు సంక్షేమం చేపడుతున్న కార్యక్రమాలపై కమిషనర్‌కు ఎంపి వివరించారు.

అభివృద్ధి అంటే.. పరిటాల కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందడమేనా.. !

- 20 ఎకరాల భూమి ఉన్న పరిటాలకుటుంబం ఈ రోజు 2 వేల కోట్లకు పడగెత్తారు
- ఉపాధి పనికి పోయి సంపాదించారా.. రైతు పని చేసి సంపాదించారా..
- బానుకోటలో సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

అనంతపురం, జులై 25 ప్రభాతవార్త బ్యూరో
పరిటాల కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందడమే అభివృద్ధి అని వారు భావిస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కనగానపల్లి మండలం మద్దెల చెరువులో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మద్దెలచెరువు గ్రామానికి ఎప్పుడు వచ్చినా సొంత గ్రామానికి వచ్చినంత ఆనందంగా ఉంటుంది. ఫ్యాక్షన్ వల్ల దెబ్బతిన్న కుటుంబాలను ఇక్కడికి వచ్చిన ప్రతిసారి గుర్తు చేసుకునే అవకాశం దొరుకుతోంది. ఆకాశం మీద పడినట్లుగా, భూమి బద్దలైనట్లు, చరిత్రలో ఎవరూ ఊహించని విధంగా ప్రళయాలు, టీవీ బాంబులు ఈ ప్రాంతం నుంచి మొదలయ్యాయి.
ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన లేని కొన్ని కుటుంబాలు అధికారంలోకి వచ్చాయి. ఆ అధికారాన్ని నిలబెట్టుకు నేందుకు దౌర్జన్యాలు చేశాయి. ఎన్నికల సమయంలో రిగ్గింగ్‌కు పాల్పడడం, కులాల మధ్య చిచ్చు పెట్టి వర్గాలు చేయడం, ఫ్యాక్షన్‌ను పెంచి పోషించేలా దుర్మార్గంగా ఈప్రాంతానికి మచ్చ తెచ్చిపెట్టారు. వారికి డబ్బులు కావాలి, పెత్తనం కావాలి, అధికారం కావాలి తప్ప ప్రజల బాగోగులు అవస రం లే దు. ఆ రోజు 20 ఎకరాల భూమి ఉన్న పరిటాలకుటుంబం ఈ రోజు 2వేల కోట్లకు పడగలెత్తారు. ఎక్కడి నుంచి వచ్చాయి ఈ డబ్బులు, ఏ విధంగా సంపాదించారు అంటూ ప్రశ్నించారు. అర్హత ఉంటే చాలు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. పరిటాల సునీత కూడా ఉచిత కరెంటు, పంటల భీమా, రైతు భరోసా డబ్బులు తీసుకుంది. కనగానపల్లి మండలంలో 5, 600 ఎకరాల్లో సోలార్‌ప్రాజెక్ట్ ఏర్పాటు కాబోతోంది. అనంతరం బానుకోటలో సచివాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పీర్లచావిడిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు,ఎంపిపిలు, జడ్పి టిసిలు, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, మండల నాయకులు, కార్యకర్తలు గృహ సారథులు, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

- గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల

గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల

గోరంట్ల,జూలై 23,ప్రభాతవార్త: పాదయాత్రలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా 90 శాతం అమలు చేశారని ఎమ్మెల్యే శంకర నారాయణ పేర్కొన్నారు.పాలసముద్రం గ్రామంలో సర్పంచ్ గంగప్ప,ఎంపీపీ ప్రమీల మూర్తి,సామలపల్లి రాము,షేక్ కార్పోరేషన్ డైరెక్టర్ ఫక్రోద్దీన్,సచివాలయ కన్వీనర్ గోవిందరెడ్డి,శ్రీనివాసరెడ్డి,అదేవిధంగా ఎగువ గంగంపల్లి పచ్చయతీలో కొండ్రెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ సుశీలమ్మ,వెంకటకృష్ణారెడ్డి, ఎంపీటిసి రామలక్ష్మి వెంకటరంగారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర నారాయణ అధ్యక్షతన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు మన జగనన్న రాష్ట్రాభివృద్ధి ఒకవైపు ప్రజా సంక్షేమాన్ని రాష్ట్ర ప్రజల కళ్లల్లో జగనన్న సురక్షతో సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఎనలేని సేవలు చేస్తున్నారన్నారు.ఏ రాష్ట్రం కూడా ఇలాంటి సదుపాయాలు లేవని,దూశంలోనే మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని,ముఖ్య మంత్రి జగనన్న ప్రజల వద్దకు పాలన కోసం వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని,గత ప్రభుత్వంలో ప్రజా ప్రతినధులు నాయకులు అవినీతికి పాల్పడి పేదలు పోందాల్సిన సొమ్మును కోట్లకు కోట్లు కూడబెట్టుకోని వెనుకేసుకు న్నారని, రాబోయే ఎన్నికల్లో టీడీపీ పార్టీని ప్రజలే భూస్థాపితం చేయడం ఖాయమని ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా పాల సముద్రంలో ఎం పిడిఓ కఘు నాథ్ గుప్తా ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యే శంకర నారా యణ అధ్యక్ష తన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పస్టిఫికెట్లను మంజురు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రంగనాయకులు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, మాజీ ఏపి ఎన్జీఓ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు సరోజ నాగేనా యక్,అశ్వర్థరెడ్డి,జడ్పి కో ఆప్షన్ డాక్టర్ బాషా, మండల కో ఆప్షన్ జబ్బార్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మహ్మద్, కన్వీనర్ లక్ష్మినరసప్ప,పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, పాటూరి లక్ష్మిరెడ్డి, సచివా లయ కన్వీనర్ సమరసింహారెడ్డి, స్థానిక నాయకులు అనిల్ కుమార్‌రెడ్డి, బాబురెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో జగనన్న ఉన్నాడు..

- 197వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం - ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

సమస్యలు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తనకల్లు, జూలై 25, ప్రభాతవార్త:
మండల పరిధిలోని కొర్తికోట గ్రామ సచివాలయం పరిధిలోని కొర్తికోట, మంగదన్నెపల్లి, తొడండ్లగట్లపల్లి నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు పూలమాలలతో, మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వం అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. అవసరమైన చోట సిమెంట్ రోడ్లు వేయుటకు ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశిం చారు. విద్యుత్ స్థంబాలు అదనంగా కావాలని ఎమ్మెల్యేకి తెలుపలగా సంబంధిత విద్యుత్ ఇంజనీర్‌తో మాట్లాడి అదనపు పోల్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కొర్తికోట గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారం లోకి వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్ర మాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారన్నారు. కెజి నుండి ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకొచ్చి ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించే విధంగా విద్యా విధానంలో మార్పులు తీసుకొచ్చారన్నారు. నాడు- నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్థాయి పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దారన్నారు. ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించే విధంగా అమ్మ ఒడి, విద్య దీవెన, వసతి దీవెన, విద్యా కానుక లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. వైద్య విధానాలలో, స్వయం సహాయక సంఘాలు, ప్రతి రంగాన్ని సమానమైన అభి వృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టారన్నారు. వీటన్నింటిని చూసి ఓర్వలేని కొందరూ అనవసరమైనటువంటి రాద్దా ంతాలతో జగనన్నపై బురద జల్లే కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. వీటన్నిం టినీ ప్రజలు గమనిస్తున్నా రన్నారు. ప్రజలు ఎప్పుడూ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీవెంకటేశ్వరవైభవం కార్యక్రమం వీడియోను లాంచ్ చేసిన జిల్లా కలెక్టర్

వీడియో లాంచ్ చేస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూలై 25 ప్రభాతవార్త
సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో అధిక శ్రావణమాసం ఈనెల 28,29తేదీల్లో శుక్రవారం, శనివారం దశమి, ఏకాదశి తిథులను పురస్కరించుకుని అనంతపురం గుత్తి రోడ్డులోని శ్రీ7 కన్వెక్షన్‌హాల్‌లో శ్రీవెంకటేశ్వరవైభవం కార్యక్రమంకు సంబంధించిన వీడియోను అనంతపురం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్‌లో లాంచ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుమలలో వైకుంఠవాసునికి జరిగేటటువంటి సేవలన్నీంటిని వైకుంఠవాసుని సేవలో ఒకరోజు అనే పేరుతో నిర్వహించడం అభినందనీయమని, సాయిట్రస్ట్ సేవలను కలెక్టర్ అభినందిస్తూ ఈ కార్య క్రమం దిగ్విజయం కావాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో అనంతపురంలో నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా సాయిట్రస్ట్ అధ్యక్షులు విజయసాయికుమార్ మాట్లాడుతూ జూలై 28వతేదీన ఊంజలసేవ, అష్టదల పద్మార్చన, సహస్రదీపాలంకరణ, పవలింపు సేవలు వుంటాయని మరుసటి రోజు 29వతేదీన తెల్లవారు జామున 5 గంటలకు సుప్రభాతసేవ, స్థపన తిరుమంజనం, పుష్పయాగం, తోమాలసేవ, తిరుప్పావసేవ, కళ్యాణోత్సవం, పవళింపు సేవ వుంటాయని ఆయన తెలిపారు.

వెంకటాపురంను సందర్శించిన పావగడ ఎమ్మెల్యే

పావగడ ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

పరిటాల ఘాట్ వద్ద పావగడ శాసనసభ్యులు

రామగిరి, జులై 25 ప్రభాతవార్త
పావగడ ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ మంగళ వారం వెంకటాపురంకు విచ్చేశారు. ఈ సందర్భ ంగా మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం పరిటాల ఘా ట్, ధర్మవరం కొండన్న ఘాట్‌లను సందర్శించి నివాళులు అర్పించారు.